

పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, శత్తుమొర తదితర సేవలను నిర్వహించారు. సాయంత్రంలో ఆలయంలో కలశస్థాపన, హోమాదిని కార్యక్రమాలు నిర్వహించి, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. సాయంత్రం రామభక్తులు శ్రీరామ దీక్షవ్రతమాలను ధరించారు. అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు భక్తులకు మాలధారణ చేశారు. వీరు 11రోజుల పాటు బ్రహ్మోత్సవాల్లో వాహన సేవలు, స్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవం తదితర కార్యక్రమాల్లో భక్తులకు సేవలు అందించనున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఎఇఒ గోపీనాథ్, సూపరింటెండెంట్ మునిబాలకుమార్, సలహాదారులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు కృష్ణప్రసాద్ భట్టర్, కృష్ణరాజు భట్టర్, బాషికాచార్యులు, ధనుష్, ఆలయ అధికారి కృష్ణమూర్తి, నాగరాజ, సిబ్బంది, పాల్గొన్నారు.

పిఆర్‌సి, ఐఆర్‌పై నిర్ణయాన్ని ప్రకటించండి : ఫ్యాప్టో



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

సిపిఎస్,జిపిఎస్ స్థానంలో ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానం అమలు, 12వ పిఆర్‌సి కమిటీ ఏర్పాటు, అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యంతర భృతి(ఐఆర్) ప్రకటిస్తామన్న ప్రభుత్వ మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలని అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో చైర్మన్ షేక్ జాబీర్, సెక్రటరీ జనరల్ గఫార్ ఖాన్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి, సాధారణంగా చనిపోయిన స్థానిక సంస్థల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబంలకు ఐదేళ్ల నుండి పెండింగ్ ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 12 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు చాలా కాలంగా కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు రూ.30 వేల కోట్లు ఉండగా ఇటీవల రెండు విడతలుగా రూ.7,300 కోట్లు చెల్లించారని చెప్పారు. ఇంక చెల్లించవలసిన 11వ పిఆర్‌సి, డిఎ, సరెండర్ లీవ్, సిపిఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి దాదాపు రూ.23 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి ఉందని తెలిపారు. వెంటనే చెల్లింపులకు సంబంధించి రోడ్ మ్యాప్ ప్రకటించి బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబరు ఒకటి నాటికన్నా ముందు వచ్చిన నోటిఫికేషన్తో నియామకమైన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పోలీసులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెంబర్ 57 ద్వారా ఉత్తర్వులు అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రకటించే డిఎలకు అనుబంధంగా ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ ప్రకటించడం ఒక విధానమని ఆ క్రమంలో 3 డిఎలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉందన్నారు. ప్రకటించి ఉన్న 5 డిఎ బకాయిలు సైతం పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. 2022 జూన్ నుండి పెండింగ్ ఉన్న సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ మరియు ఉద్యోగ విరమణ పొందిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని కోరారు. రివర్స్ 11వ పిఆర్‌సి బకాయిలు సైతం ఇంకా పెండింగ్లో ఉండడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం సిపిఎస్ ఉద్యమంలో ఉపాధ్యాయులపై పెట్టిన పోలీసు కేసులు మాఫీ చేయాలని ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్లు రవిశంకర్, సిబాతుర్రహ్మాన్, కో-చైర్మన్లు రామకృష్ణ, శివారెడ్డి, జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్ హరిబాబు, మహమ్మద్ ఇలియాస్, సెక్రటరీ జనరల్ మధుసూదన్, జిల్లా కోశాధికారి జఫరుద్దీన్, కార్యదర్శి సుధాకర్ నాయుడు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, ఎస్‌టియు నాయకులు సుబ్రమణ్యం రాజు, పిఇటి అసోసియేషన్ నాయకులు రమేష్, నరసరాజు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎపిజిబిలో డిపాజిట్లపై అధిక వడ్డీ : జిఎం



నూతన బ్యాంకు భవనాన్ని ప్రారంభిస్తున్న జిఎం గిరి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులలో ఇతర బ్యాంకుల కన్నా అధికంగా వడ్డీ ఇస్తున్నామని ఆ బ్యాంకు జనరల్ మేనేజర్ ఆర్.గిరి తెలిపారు. ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా గల ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంకు మెయిన్ శాఖను మన్నూరు పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న భవనంలోకి మార్చగా బుధవారం జిఎం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇతర బ్యాంకులతో పోలిస్తే సేవలు ఎపిజిబిలో తక్కువగా ఉండేవన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, ఇతర బ్యాంకులకు ధీటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కూడా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తోందని అన్నారు. ముఖ్యంగా అన్ని బ్యాంకుల కంటే తమ బ్యాంకులో ఇచ్చే గృహ రుణాలకు స్థిర వడ్డీని ఇస్తున్నామని అన్నారు. వాట్సాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపిఐ, నెట్ బ్యాంకింగ్ సేవలను కూడా అందిస్తున్నామని వివరించారు. త్వరలోనే రాజంపేట మెయిన్ బ్రాంచ్ వద్ద ఒక ఎటిఎం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్, రాజంపేట బ్రాంచ్ సీనియర్ మేనేజర్ కె.రాజేష్ బ్యాంకు అందిస్తున్న సేవలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిజిబి రీజినల్ శాఖ పరిధిలోని బ్యాంకు మేనేజర్లు భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, దుష్యంత్, నాగేశ్వర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీరాములు, పుల్లంపేట ఎపిజిబి శాఖ మేనేజర్ శ్రీనివాసన్, స్థానిక ఖాతాదారులు పోకల ప్రభాకర్, భాస్కర్ పంతులు, హిమబిందు లతోపాటు మరి కొంతమంది ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల పనితీరు మెరుగుపర్చుకోవాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రెవెన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని బోయనపల్లిలో ఉన్న అన్నమాచార్య యూనివర్సిటి ఆడిటోరియంలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి ఆధ్వర్యంలో రాజంపేట డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డిటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎసిడిటిలు, విఆర్ఒ, విఆర్ఎలతో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై డివిజన్ స్థాయి 2వ రెవెన్యూ అధికారుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ ఫిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్‌డిటిలు, విఆర్ఒ, విఆర్ఎలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. డివిజన్‌కు సంబంధించి మొత్తంగా 7229 ఫిర్యాదులు అందగా ఇప్పటివరకు 6982 సమస్యలను పరిష్కరించారని కేవలం 247 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఐదు అంశాలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా అందాయని ఇందులో రెవెన్యూ రికార్డులలో ఎంట్రీల దిద్దుబాటు, మ్యుటేషన్స్, ల్యాండ్ గ్రాబింగ్, రీ సర్వే అభ్యర్థనలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులలో అందిన 4182 దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ మరియు రీ సర్వే దరఖాస్తుల సమస్యల పరిష్కారంలో జిల్లాలో రాజంపేట డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని ఇందుకు చొరవ చూపిన సబ్ కలెక్టర్, తహశీలార్లు, అధికారులందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని సూచించారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు విఆర్ఒ, విఆర్ఒలు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తహశీల్దార్, మండల సర్వేయర్లు ఏ రోజు కా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి మాట్లాడుతూ రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతామని అన్నారు. రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్వే శాఖ ఎడి భరత్ కుమార్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించండి



నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

ప్రజాశక్తి మదనపల్లె అర్బన్

ఏళ్ల తరబడి చాకిరీ చేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బసినికొండ గ్రామ పంచాయతీ కాంట్రాక్టు కార్మికులు, స్వచ్ఛ భారత్ కార్మికులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తమ సమస్యలను వివరిస్తూ లేఖ రాశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య, సిఐటియు గౌరవాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె రూరల్ మండలం, బసినికొండ గ్రామ పంచాయతీలో 25 ఏళ్లుగా కార్మికులుగా ప్రజలకు సేవలు చేస్తున్నామన్నారు. అయినా ఇంతవరకు కనీస వేతనాలు అమలు కాలేదన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడవక పస్తులు ఉంటున్నామని, ప్రతినెలా జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని వాపోయారు. ఒక్కోసారి 4 నెలల నుండి 8 నెలల వరకు కూడా వేతనాలు ఇవ్వక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీని మూలంగా కిరాణాషాపుల్లో అప్పులు పుట్టక అవస్థలు పడాల్సి వస్తోందని, సకాలంలో కరెంట్ బిల్లులు కట్టలేకపోతున్నామని, రోహురోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండడంతో మరిన్ని కష్టాలు పడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో పని చేసేందుకు అవసరమైన పనిముట్లు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, సెలవులు ఇవ్వరని, ఇంకా కొన్ని పంచాయితీల్లో నాటి ప్రభుత్వం జారీ చేసిన జీవో 550 నేటికీ అమలు కాలేదన్నారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ అమలు కోసం 2019లో ప్రభుత్వం జారీ చేసిన 57, 137, 142, 680 జీవోలను హైకోర్టు తీర్పు మేరకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి 9నెలలు గడుస్తున్నా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. పంచాయతీల పరిసరాల పరిశుభ్రత గురించి గొప్పగా చెప్పే పవన్ కళ్యాణ్ అందులో భాగమైన కార్మికుల గురించి మాట్లాడి, సమస్యలు పరిష్కారం చేసి, కుటుంబాలను పస్తుల నుండి కాపాడి, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.... రాష్ట్ర అధ్యక్షులు డి వెంకట్రామయ్య, వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సురేంద్రబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రమీలమ్మ శ్యామలమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గోపాలు, రవి, నాగరాజు, అంజమ్మ, రమణమ్మ, గంగులమ్మ, బసినికొండ శ్రీనివాసులు, రూరల్ మండలం గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



చమర్తిని సన్మానిస్తున్న న్యాయవాదులు

సామాన్యులకు అండగా ఉండాలి :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సామాన్యులకు న్యాయం జరిగేలా న్యాయవాదులు కృషి చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధవారం రాజంపేట కోర్టు ఆవరణంలో నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ అధ్యక్షులు హనుమంతునాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తిని న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన న్యాయవ్యవస్థలో ఎన్నో కేసులు పరిష్కరించిన గొప్ప న్యాయవాదులు ఉన్నారని అన్నారు. తప్పు చేయకుండా కేసుల్లో ఇరుక్కున్న అమాయకులు, తప్పు చేసిన వారు కూడా కోర్టుల చుట్టూ తిరుగుతుంటారని పేర్కొన్నారు. సామాన్యులకు అండగా ధర్మం వైపు నిలిచి న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచాలని కోరారు. సామాన్యుడికి బార్ కౌన్సిల్ కూడా అండగా ఉంటే ఎటువంటి ఆటుపోట్లనైనా ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు. చాలామంది న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కుతారని, అటువంటి వారికి న్యాయం అందేలా న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ న్యాయవాదులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారాలి : డిఇఒ

ప్రజాశక్తి-రాయచోటి

విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారితే సమాజం అభివృద్ధి చెందుతుందని డిఇఒ సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఎంటర్ ప్రేన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం, జిల్లాస్థాయి ప్రాజెక్టు ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వ్యవస్థాపక మనస్తత్వ ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ, ఉద్యమ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా జిల్లాలోని 40 పాఠశాలలలో 9వ తరగతి విద్యార్థులకు వ్యవస్థాపక మనస్తత్వము అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని అమలుపరిచామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సమాచార నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనలు, సృజనాత్మకత వంటి నైపుణ్యాలు పెంపొంది విద్యార్థులు వ్యవస్థాపకులుగా రూపొందుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 40 పాఠశాలల నుంచి విద్యార్థులు రూపొందించిన ఉత్పత్తులను ప్రదర్శించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఉత్పత్తులను తయారుచేసిన విద్యార్థులను ఎంపిక చేసి మొమెంటో, సర్టిఫికెట్‌లను బహూకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ అజయ్‌కుమార్‌బాబు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, జ్యూరీ సభ్యులు ఆంజనేయులు, శివలక్ష్మి, జిల్లా కో-ఆర్డినేటర్ కరీముల్లా, నాయకులు రామచంద్ర, ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఇఒ సుబ్రహ్మణ్యం

వడదెబ్బపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-మదనపల్లె : వడదెబ్బపై ప్రజలకు అవగాహన అవసరమని ఆరోగ్య వైద్యాధికారి మహమ్మద్ రఫీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీల్ పేర్కొన్నారు. నీరుగట్టు వారిపల్లి సచివాలయం పరిధిలో ఉన్న గజ్జలకుంట అప్పారావు వీధి, అప్పారావు తోట లలో ప్రజలకు వడ దెబ్బ, ఫ్రైడే డ్రైడేపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు వేసవి కాలం ప్రారంభం ఐనందువల్ల వేడి వల్ల ఆరు బయట నిద్రించడం, గాలి కొరకు తలు పులు, కిటికీలు తెరచి ఉంచడం వల్ల దోమలు ఇళ్ల లోకి చేరడం వాటి కాటు వల్ల జ్వరాలు ప్రబలుతాయని అన్నారు. ఎండలు క్రమేపి పెరుగుతున్నందున వాతావరణ శాఖ, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖలు హెచ్చరికలు జారీ చేశాయని అన్నారు. ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎక్కువగా ఎండకు గురి కావడం వల్ల మెదడులో ఉష్ణోగ్రత ను నియంత్రణ చేసే కేంద్రం దెబ్బతిని వడ దెబ్బకు గురి అయి సరైన సమయం లో ప్రథమ చికిత్స అందక పోతే చనిపోయే ప్రమాదం ఉందన్నారు. వేసవిలో నీటి కొరతతో తొట్టెలలో నీటిని నిల్వ ఉంచుకోవడం, మూతలు పెట్టక పోవడం వల్ల దోమలు గుడ్లు పెట్టి అవి లార్వాలుగా మారి 14వ రోజుకు పెద్ద దోమలుగా మారి మలేరియా, డెంగీ, ఫైలేరియా, మెదడు వాపు, చికన్‌గున్యా వంటి జ్వరాలను వ్యాప్తి చేస్తాయని తెలిపారు. వడ దెబ్బ, విషజ్వరాలకు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే గర్భిణులు, భాలింతలు, పదేళ్లలోపు పిల్లలు, 60సంవత్సరాల పైబడిన వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతీ శుక్రవారం నీరు నిల్వ ఉన్న తోట్టెలు, డ్రమ్ములు శుభ్రం చేసుకోవాలని సూచించారు. పొలం పనులు చేయు కూలీలు, రైతులు ఉదయం ఆరు గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల పైబడి మాత్రమే పని చేయాలని సూచించారు. ప్రతి గంటకు గ్లాస్ నీరు తాగాలన్నారు. ఒఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసరమైతే బయటకు వెళ్లవద్దని తెలిపారు. మాంసాహారం, ఉప్పు, కారం, మసాలాలు తగ్గించాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ కార్యదర్శులు రెడ్డెప్ప, బాలాజీ, మహమ్మద్ జిలాని, ఆరోగ్య కార్యదర్శులు జగదీశ్వరి, విజయలక్ష్మి, శంకరమ్మ, హేమలత, ఆశా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు తమ మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ అపూర్వంగా కలిశారు. ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 1975 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం కలిశారు. 50 ఏళ్ల తర్వాత వీరి కలయిక ఒక మరపురాని జ్ఞాపకంగా నిలిచింది. ఈ సందర్భంగా వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. 82 ఏళ్ళ వయస్సులోనూ తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన గురువులు కె.ఆర్.వెంకటరెడ్డి, ఎ.రెడ్డి సుబ్రమణ్యంలను చూసినా పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. బెంగళూరు, మైసూరు, హైదరాబాద్, తిరుపతి వంటి దూర ప్రాంతాల నుండి కూడా పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరు కావడం విశేషం. శంకర్‌రాజు వినిపించిన కవితల్లో పీలేరు గొప్పతనాన్ని, పూర్వ విద్యార్థుల అనుభవాలను, చిన్ననాటి జ్ఞాపకాలను అందరికీ గుర్తు చేశాయి. పూర్వ విద్యార్థులు తమ బాల్యంలోని అనేక సంఘటనలను ఒకరితో ఒకరు పంచుకంటూ సమావేశంలో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, టేబుల్స్ తయారు చేయడం. మెరిట్ స్కాలర్‌షిప్‌లను చేసి విద్యార్థులకు అందించడంప్రతి సంవత్సరం ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించడం. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం, ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న జుబేర్ అహ్మద్

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పట్టణంలోని కొండూరు జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాసాపేటలోని కడప రోడ్డులో బుధవారం అజ్మతుల్ల వారి కుటుంబ సభ్యులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉనందున ఈ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని పట్టణానికి వచ్చే రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏడాది చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేసవికాలంలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి తాము ఏర్పాటు చేసిన చలివేంద్రంలో చల్లని 50 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ అందుబాటులో ఉంటుందని ఉదయం నుంచి సాయంత్రం వరకు చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కొండూరు అయేషా, రహమత్ బీ, హబీబుల్లా, యాస్మిన్, సున్వేరా, జుబేర అహ్మద్, జులేఖ, సమీయుల్లా, ఫర్షాద్, పాలగిరి మొహమ్మద్, సుంకేసుల వన్నూరుబాషాషేక్ నిసార్, జక్రియ పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-వాల్మీకిపురం


ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా ముస్లిముల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వక్ఫ్ సవరణ బిల్లును తీసుకురావడాన్ని ముస్లింలు ముక్తకంఠంతో నినదించారు. బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక గాంధీబస్టాండ్ వద్ద నిరసనలు వ్యక్తం చేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వం పునరాలోచించాలి : వైసిపి

మదనపల్లె అర్బన్ : ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని, కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన తెలుగుదేశం, జనసేన పార్టీలు వ్యతిరేకించాలని వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. ముస్లింలకు అన్యాయం చేసే బిల్లుకు మద్దతునిస్తే ముస్లిం సమాజ ద్రోహులుగా మిగిలిపోతారని మీడియా సమావేశంలో హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీలోని ముస్లిం ప్రజా ప్రతినిధులు, నాయకులు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పదవులకు రాజీనామా చేస్తారా అని సూటిగా ప్రశ్నించారు. మద్దతిచ్చే విషయంలో మీవైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు మల్లికార్జునరెడ్డి, వకొత్తపల్లి మహేష్ బాబు, 3వ వార్డు నూర్, యాసీన్, జబీ, యూనస్, ముజీబ్, షానవాజ్, సాదిక్, నవాజ్, అబ్దుల్లా, తాజ్, నూర్ మొహిద్దీన్, కేశవ, బషిరీ, వినుథా బాయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి చట్టం నిర్వీర్యానికి ప్రభుత్వం కుట్ర

-బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు



మాట్లాడుతున్న బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని బహుజనసేన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచందు మాట్లాడుతూ 2024లో రాష్ట్రంలో ఉన్న 98మంది ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పిల పోస్టింగులను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి బాధితులకు మెరుగైన న్యాయాన్ని అందించేందుకు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ద్వారా 2014లో ప్రత్యేక ఎస్‌సి, ఎస్‌టి సెల్ ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా డిఎస్‌పిలను నియమించారన్నారు. 2024 ఎన్నికల సమయంలో ఆ డిఎస్‌పిలను ఎన్నికల విధులకు వినియోగించేందుకు తప్పించారని, ఆ తరువాత ప్రభుత్వం ఏర్పాటైనా తిరిగి ఆ పోస్టులను పునరుద్ధరించలేదన్నారు. ఈ విషయాన్ని బహుజ నసేన జాతీయ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, డిజిపికి లేఖ రాయించడంతో పాటు రాష్ట్ర హోం మంత్రి అనిత ను కలిసి వినతి పత్రం ఇచ్చామన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిల కేసుల పట్ల పోలీసుల నిర్లక్ష్య వైఖరిని వివరించడం జరిగిందన్నారు. ఎస్‌సి,ఎస్‌టి ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ల వ్యవస్థ నిర్వీరం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకంమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపి ఎస్‌సి, ఎస్‌టి బాధితుల పరిరక్షణ కోసం ఏర్పడిన ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్ఠంగా అమలు పరిచే దిశగా డిఎస్‌పిల వ్యవస్థను పునరుద్ధరిస్తూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈనెలాఖరున విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బహుజన సేన రాష్ట్ర నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము హరిబాబు, ఎస్‌టి నాయకులు మూడే రూపానాయక్, రాఘవేంద్ర యాదవ్, మహిళా నాయకురాలు మేరీ, గాంధీపురం లారా, రెడ్డిశేఖర్, భాను, ప్రకాష్, ఆలీ, వెంకటేష్, రామచంద్ర పాల్గొన్నారు.



గాలివీడులో ఫారం పాండ్స్ పనులు చేస్తున్న కూలీలు

'ఉపాధి' కూలీలకు కనీస వసతులు కరువు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలో ఉపాధి హామీ పథకం కింద పనులు కూలీలకు కనీస వసతులు కూడా కరువయ్యాఇ. నీరు, నీడ, వసతి కూడా లేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. కష్టపడి పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కూడా భద్రత లేకుండా పోయే పరిస్థితులు ఉన్నాయి. ఉపాధి పనులకు వెళ్ళే ఉదయం పది గంటల నుంచే వేసవి తాపానికి గురవుతున్నామని, ఇనుప పనిముట్లు కూడా ఎండకు వేడెక్కి చేతులకు బొబ్బలు పుడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ వేడిమికి వడదెబ్బకు గురయ్యే ప్రనమాదముందని కూలీలు ఆందోళన చెందుతున్నారు. పనిచేసే ప్రాంతాల్లో నీడ కోసం టెంట్లు, నీరు, ఒఆర్ఎస్, మజ్జిగలను అందుబాటులో ఉంచాలని ఉపాధి పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన మౌలిక వసతులు కల్పించి ఎండ తీవ్రత నుంచి కాపాడాలని కోరుతున్నారు.



సురేంద్రరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

వైసిపి నాయకుడిని పరామర్శించిన 'చింతల'

ప్రజాశక్తి-కలికిరి

అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి సీనియర్ నాయకుడు సురేంద్రరెడ్డిని అరవపల్లిలోని తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, నల్లారి తిమ్మా రెడ్డితో కలసి పరామర్శించారు. బుధవారం మండలంలోని అరవ వాండ్లపల్లికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను పరామర్శించి కుటుంబసభ్యుకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం బీడీ కాలనీలో వైసిపి నాయకుడు భానుప్రకాష్ ఇటీవల నూతన గృహ ప్రవేశం చేసిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలుసుకుని వారిచే క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు చింతల రమేష్‌రెడ్డి, సమాచార హక్కు చట్టం నియోజకవర్గం అధ్యక్షుడు మద్దిరాల మల్లికార్జున, మాజీ ఎంపిటిసి వేంపల్లి ఖాదర్ బాషా, హనీఫ్, ఎస్‌టిడి హరి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'యల్లటూరు'ను కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్



యల్లటూరును సన్మానిస్తున్న శేఖర్

ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ బుధ వారం పట్టణ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద గల యల్లటూరు భవన్‌లో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శేఖర్‌తో పాటు జనసేన నాయకులు నిమ్మనపల్లి పవన్‌కుమార్, పెద్దపల్లి అశోక్, మనోహర్‌పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో మార్పులు

ప్రజాశక్తి-చిట్వేలి : మండల పరిధిలోని చిట్వేలి సబ్ స్టేషన్ కింద రైతులకు ఇచ్చే విద్యుత్ సరఫరా లో కొద్దిపాటి మార్పులు చేసినట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. ఉదయం పూట వచ్చే విద్యుత్‌ను నాలుగు గంటల నుంచి 11 వరకు, మధ్యాహ్నం కరెంటు 11 గంటల నుంచి సాయంకాలం ఆరు వరకు, రాత్రిపూట తొమ్మిది గంటల నుండి 11 గంటల యథావిధిగా రెండు గంటలు రైతులకు విద్యుత్‌ను సరఫరా చేయడంజరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా రెండు రోజుల నుంచి విద్యుత్ లో మార్పులు చేయడం వలన రైతులకు తెలియకపోవడంతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. అసలే వేసవి కాలం కావడంతో విద్యుత్ సరఫరాల ఏవైనా మార్పులు ఉంటే ముందుగా సమాచారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 24/2025
O.S.NO:171/2018

షేక్ మౌల, S/o నన్నే సాహెబ్ ఏ సాదక్ వల్లి, వయస్సు 59 సం., ముస్లిం, తిమ్మాయ పాలెం (V), K.S. అగ్రహారం పోస్టు, చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా.

...పిటీషనర్/వాది

V/S

1. షేక్ నన్నే సాహెబ్ ఏ సాదక్ వల్లి (died)
2. షేక్ ఇమామ్ ఖాసిమ్ ఏ ఖాసిమ్ సాహెబ్, S/o నన్నే సాహెబ్ ఏ సాదక్ వల్లి, వయస్సు 61 సం.
3. షేక్ ఉస్మాన్ వల్లి, S/o నన్నే సాహెబ్ ఏ సాదక్ వల్లి, వయస్సు 42 సం.
4. షేక్ అబ్దుల్, S/o నన్నే సాహెబ్ ఏ సాదక్ వల్లి, వయస్సు 42 సం.
5. షేక్ కరిముల్లా S/o నన్నే సాహెబ్ ఏ సాదక్ వల్లి, వయస్సు 40 సం.

పై తెలిపిన 1 to 5 రెస్పాండెంట్లు తిమ్మాయపాలెం (V), K.S.అగ్రహారం పోస్టు, చిట్వేలి మండలం అన్నమయ్య జిల్లా.

6. షేక్ పర్వీన్ W/o బురాన్, వయస్సు 54 సం., opp: R&B గెస్ట్ హౌస్, చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా.
7. షేక్ నూర్జహాన్ W/o మౌల, 49 సం., Near Y.S.R statue, చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా.
8. షేక్ ఖాదర్; W/o బాదుల్లా, వయస్సు 47సం., నగిరిపాడు పోస్టు, చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా.
9. షేక్ కరిమున్ని, W/o మొహమ్మద్ రఫీ, వయస్సు 45 సం., D.No:9/658, రంగనాయకులపేట, రైల్వే కోడూరు పోస్టు & మండలం, అన్నమయ్య జిల్లా.
10. షేక్ ఫర్జానా, W/o షేక్ మీరా వలి, వయస్సు 39 సం., R/o బిస్మిల్లా బిర్యానీ సెంటర్, చిట్వేలి-రాపూర్ రోడ్డు సర్కిల్, చిట్వేలి (v), (p) & మండలం, అన్నమయ్య జిల్లా.
11. షేక్ రఫీ S/o షేక్ మస్తాన్ (కాలేషా), వయస్సు 36 సం., R/o తిమ్మాయపాలెం (v), K.S. అగ్రహారం పోస్టు, చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా.
12. షేక్ మహబూబ్ బాష, S/o షేక్ మస్తాన్ (కాలేషా), వయస్సు 33 సం., D.No:6/661, కుమ్మర వామి తిప్ప, జెండా వీధి, శ్రీకాళహస్తి (v), (p) & మండలం, తిరుపతి జిల్లా.
13. షేక్ ఫార్హానా, W/o షేక్ హుస్సేని, వయస్సు 30 సం., C/o బడా బచా సాహెబ్, నగిరిపాడు (v) & (p), చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా.

...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

నోటీసు

పై పిటీషనర్ రెస్పాండెంట్ నెం. 11 పైన పై కనబరచిన O.S.No.89/2023లో ప్రతివాదిగా చేర్చమని పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు విషయమై రెస్పాండెంట్ నెం.11కు ఎలాంటి ఆక్షేపణలున్న యెడల 09.04.2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కనిన కోర్టులో మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the Court//
నాయుని బాలాజీ,
వాదిపరం అడ్వకేట్,
రాజంపేట. మొబైల్ :94404 26907

ఉచిత కోచింగ్ ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంచే పాలిసెట్, ఎపిఆర్‌జెసి ప్రవేశాల నిమిత్తం నిర్వహించే పరీక్షలకు తయార య్యేందుకు ఉచిత కోచింగ్‌లో ప్రవేశాలకు బుధవారం రమణప్ప పాఠశాలలో శ్రీకారం చుట్టారు. గత 16ఏళ్లుగా కోచింగ్ ఇస్తున్నారు. ఈ అవ కాశాన్ని 10వ తరగతి పరీక్షలు రాసిన గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని నిర్వాహకలు తెలిపారు.

IN THE COURT OF THE IInd ADDITIONAL DISTRICT JUDGE, MADANAPALLI

I.A.No. 598/2019
O.S.No. 100/2011

Galeti Sreenivasulu. ...Plaintiff

Vs

Goparaju Viswantha Rao and Other's. ...Defendants

NOTICE TO RESPONDENT NO:6

K.Gopal, S/o Kallanagari Mallanna, R/at Badikayalapalle (V&P), B.Kothakota Mandal, Annamaiah District.

పై తెలిపిన కేసు నందు R-6గా (ప్రతివాది) ఉన్నందున మీరు పై తెలిపిన కోర్టు నందు తేది.17.04.2025న ఉదయం 10.30 కు మీరు గాని, మీ తరపున వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనుటకు పై కోర్టు వారు ఆర్డర్ వేసి ఉన్నారు. అట్లు హాజరు కాని పక్షంలో మిమ్ములను ఎక్సుపార్టీగా తీర్మాణించబడును.

N.S.N.PRASAD, B.Com.,LL.B.,
Advocate,
MADANAPALLE.

బైక్‌లతో విన్యాసాలు..ప్రమాదాలకు సంకేతాలు

- పోలీసులు హెచ్చరించినా తీరుమార్చుకోని యువత

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ల సంఖ్య రోజురోజూకు పెరుగుతోంది.పోలీసులు హెచ్చరించినా యువత తీరు మారలేదు. బి.కొత్తకోట పట్టణంలో స్కూళ్లు, కాలేజీలు వదిలితే అమ్మాయిలు ముందు స్టంట్ చేస్తూ ఒక బైక్‌పై ముగ్గురు లేక నలుగురు కూర్చొని వేగంగా నడపడమే కాకుండా మద్యం సేవించి మరి అరుపులు కేకలతో పాటు సైలెన్సర్లను కూడా గన్ షాట్ వచ్చే విధంగా ద్విచక్ర వాహనాలను రెడీ చేపించుకొని విన్యాసాలు చేస్తున్నారు. వీరి ఆగడాలను ఎవరైన ప్రశ్నిస్తే పెద్దంతరం, చిన్నంతరం లేకుండా వారిపైనే తిరుగుబడుతున్నారు. వీరి ఆగడాలతో బాలికలు అటు కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక ధైర్యంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లలేక వారి విన్యాసాలు చేస్తున్నప్పుడు తిట్టుకోవడం తప్ప ఏమి చేయలేకపోతున్నారని పలువురు బాలికలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లని గతంలో సిఐ జీవన్ గంగానాథ్ బాబు గుర్తించి వారితోపాటు వారి తల్లితండ్రులకు కూడా పోలీస్ స్టేషనుకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినా తీరు మారలేదు. అదే యువకులు ఇంతకమించి ఏమి చేయగలరని స్నేహితులతో కలిసి మాట్లాడుకోవడం శోచనీయం. కొంత మంది పిల్లలు చదువుకోకుండా, పనికి వెళ్లకుండా, తల్లిదండ్రుల మాట పెడచెవిన పెట్టి ఇష్టాను సారంగా ప్రవర్తిస్తూ బైక్‌తో రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు భయభ్రాంతులకు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైనర్ల తల్లిదండ్రులకు కౌనెల్సింగ్ ఇచ్చి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఎస్‌పి స్పందించి బి.కొత్తకోటలో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలను, బాలికలన ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బైపాస్ రోడ్డులో బైక్‌పై వెళుతున్న నలుగురు మైనర్లు

శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకోండి : సిఐ



పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న సిఐ సత్యనారాయణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మదనపల్లె రూరల్ సర్కిల్ సిఐ సత్యనారాయణ బుధవారం నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ తిప్పేస్వామితో కలిసి పోలీసు సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిత్యం నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వాటిని తక్షణం పరిష్కరించడానికి ప్రయత్నించాని చెప్పారు. వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్ వైర్ల చోరీలు నిత్యం జరుగుతున్నాయని ప్రత్యేక నిఘా ఉంచి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకోవాలని తెలిపారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీలు నిర్వహించాలని అన్నారు. మండలంలోని ప్రతి రోడ్డు మార్గంలోను, ప్రతి దుకాణాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని పేర్కొన్నారు. రౌడీ షీటర్లు, గంజాయి స్మగ్లింగ్, అక్రమ మద్యంపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, బాధితుల ఫిర్యాదును స్వీకరించి సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజలలో పోలీసులపై మంచి అభిప్రాయం ఏర్పడేలా వ్యవహరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల దాహం తీర్చడానికే నీటి తొట్లు : ఎమ్మెల్యే



నీటి తొట్లకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మీ

ప్రజాశక్తి-పుల్లంపేట

వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నీటి తొట్లను ఏర్పాటుచేస్తోందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బావికాడపల్లి పంచాయతీలోని శ్రీకృష్ణ మందిరం దగ్గర పశువుల దాహార్తి తీర్చేందుకు పశువుల నీటి తొట్టి నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. అనంతరం పచ్చ వారిపల్లి గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే మోటారు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. బావికాడపల్లిలోని కాపెర్ల నాగేశ్వరరావు, గీతాంజలి అను నూతన దంపతులను, ఆశీర్వదించి వారిచ్చిన విందులో పాల్గొన్నారు. పుల్లంపేట శివాలయంలో కొత్తపేటరాచ పల్లికి చెందిన రెడ్డిచర్ల ప్రణయ్‌రాజు, రమ్య దంపతులు ఆహ్వానం మేరకు కుమారుడు నామకరణం కార్యక్రమంలో పాల్గొని కిషన్ కుమార్ రాజా అనే బాలుడిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పుల్లంపేట మండల ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు కర్ణం రాజా నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తెలుగు మహిళ ఆదిలక్ష్మి ,రాహుల్‌రెడ్డి, సాయి గిరీష్ రెడ్డి, సాలువరమణరాజు, రెడ్డయ్యనాయుడు, ప్రభాకర్ నాయుడు, చర్లశంకర్‌రాజు, సుబ్బరాజు, చరణ్‌తేజరెడ్డి పాల్గొన్నారు.

నిమ్మనపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశువులకు తాగునీటి తొట్టెలు నిర్మిస్తున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు వెంకటరత్నం తెలిపారు.మండలంలోని కొండయ్యగారిపల్లె పంచాయతీ, వెంకోజిగారిపల్లె అంబేద్కర్ కాలనీలో ఎపిడి శ్రీనివాసులు, ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, ఎపిఒ రమేష్, టిడిపి నాయకులు జగదీష్, ఉపాధి హామీ సిబ్బందితో కలసి పశువుల తాగునీటి తొట్టి నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రస్తుతం ముంచుకొస్తున్న వేసవితాపాన్ని దృష్టిలో ఉంచుకుని నోరులేని మూగ జీవాలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మండలంలో 30 నీటి తొట్టెల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిం దన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అంబేద్కర్ కాలనీలో నీటి తొట్టె నిర్మా ణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మిథున్‌చక్రవర్తి, టిడిపి నాయకులు జగదీష్, మహమ్మద్‌రఫీ పాల్గొన్నారు.



నిమ్మనపల్లి: నీటితొట్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న అధికారులు



మాట్లాడుతున్న ఎంపిడిఒ అబ్దుల్ రహీం

ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-కలకడ

ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఒ అబ్దుల్ రహీం తెలిపారు మండల కేంద్రమైన కలకడలో ఉన్న చెత్తతో సంపద తయారుచేయు కేంద్రంలో పారిశుధ్యం, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం పనితీరుపై సిబ్బందికి ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. కలకడ గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానిక ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పారిజాన్, అలీఖాన్, ఇఒపిఆర్‌డి మహమ్మద్ రియాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి కె.దేవేంద్ర, మండల పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

అగ్ని ప్రమాదంలో వరిగడ్డివాములు దగ్ధమై ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని పరసుతోపు పంచాయతీ చేలురు వాండ్లపల్లెకు చెందిన తూగి మద్దిరెడ్డి గడ్డివాములు అగ్ని ప్రమాదంలో దగ్నమయ్యాయి. పాడి ఆవుల పెంపకంతోని జీవనం సాగించే కుటుంబం ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చేలూరు వాండ్లపల్లెకు వెళ్లి బాధితు లను పరామర్శించి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీన చౌడేశ్వర్, వైస్ ఎంపిపి కరీం, నాయకులు నర్సరీ శివ, జయ నారాయణరెడ్డి, కన్నె మడుగు సురేంద్రనాథ్, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే

ఆటిజం వైకల్యంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

సామాజిక సూచనలను అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్న పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేకంగా తీర్చిదిద్దడానికి భవిత కేంద్రం సిబ్బంది చర్యలు చేపడుతున్నదని ఎంఇఒలు పద్మావతి, నారాయణ పేర్కొన్నారు.బుధవారం ఆటిజం వైకల్యం పై భవిత కేంద్రం సిబ్బంది, హెచ్ఎం సుజాతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. సమాజంలో ఆటిజం వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న పిల్లలను తల్లిదండ్రులు గుర్తించి భవిత కేంద్రంలో చేర్పించాలన్నారు. ఇటువంటి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని సమస్య నుంచి బయటపడ'డానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రత్యేక ప్రతిభావంతులను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులు, ఎంఆర్‌సి సిబ్బంది, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది గుర్తించి భవితకేంద్రంలో చేర్పించాలని అన్నారు.

గృహ లబ్ధిదారులు అనుబంధ సర్టిఫికెట్ తీసుకోవాలి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని పక్కా గృహాలులకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద అనుబంధం సర్టిఫికెట్ తీసుకోవాలని మండల హౌసింగ్ ఎఇ కెవిఎం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు సంబంధించిన రికార్డులు ఉన్నాయని ఇంటికి సంబంధించిన పట్టాలు త్వరగా చేసుకుని వస్తే వారికి వెంటనే పక్క గృహాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఖాజామియా సేవలు మరువలేనివి : 'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం : నీలకంఠరావుపేట మాజీ సర్పంచ్ ఖాజామియా సేవలు మరువలేనివని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మాజీ సర్పంచ్ ఖాజామియా బుధవారం మృతి చెందారు. బుధవారం శ్రీకాంత్‌రెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖాజామియాతో తనకున్న అనుబంధాన్ని శ్రీకాంత్ రెడ్డి గుర్తుకు చేసుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు.శ్రీకాంత్‌రెడ్డి వెంట వైసిపి మైనార్టీ నాయకుడు అయూబ్‌ఖాన్, జాఫర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవా అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె : అంబేద్కర్ సేవా అవార్డు గ్రహీత మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యముల సుదర్శన్‌ను మాల మహానాడు రాష్ట్ర నాయకులు చంద్రయ్య, మండ లాధ్యక్షుడు వీరనాల మాణిక్యం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవలన ఒంగోలులో ఉగాది పండుగ సందర్భంగా ఆయన అంబేద్కర్ సేవా రత్న అవార్డు అందుకున్న సందర్భంగా మండల నాయకులు సన్మానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సుదర్శనం మాట్లాడుతూ దళితుల సమస్యల పైన సుధీర్ఘ పోరాటాలు చేయడంతో నేడు రిపబ్లిక్ పార్టీ గుర్తించి తనకు ఉగాది పండుగ సందర్భంగా అంబేద్కర్ సేవా అవార్డు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎస్‌సి వర్గీకరణతో మాల, మాదిగల మధ్య విభేదాలు సృష్టించడం దారుణమన్నారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు చంద్రయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గుండా మనోహర్, శ్రీరాములు, జగదీష్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఐఎన్‌టిఎస్‌ఒలో శ్రీచైతన్య విజయభేరి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఐఎన్‌టిఎస్ఒ తుది ఫలితాలలో భువనగిరిపల్లి ఆర్చి వద్దగల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారని ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిఎం రమణయ్య, ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. రాజంపేట మొదటి బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 153మంది ఫైనల్ ఫలితాలలో విజయం సాధించాని అన్నారు. విజయం సాధించిన విద్యార్థులు బహుమతులతో పాటు బంగారు పతకం, ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో నేటి పోటీ ప్రపంచానికి దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ శివ శంకరయ్య, ప్రైమరీ ఇన్‌ఛార్జి దీపిక, ఒలంపియాడ్ ఇన్‌ఛార్జి చిన్న రెడ్డయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, షబ్బీర్, శ్రీహరి, బాబు, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.



నందలూరు : డాక్టర్ నాగేంద్రప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉద్యోగ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలో పంచాయతీ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న చలపతిరావు ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా బుధవారం అధికారులు సన్మాన సమావేశాన్ని నిర్వహించి ఆయనకు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సచివాలయాల జిల్లా ఇన్‌ఛార్జి, డిఎల్‌డిఒ లక్ష్మీపతి, డిఎల్‌పిఒ నాగరాజా, డ్వామా ఎపిడి శ్రీనివాసులు, ఎంపిడిఒలు పరమేశ్వర్ రెడ్డి, లీలా మాధవి, రంగయ్య, ఎఒ రమేష్ బాబు లతోపాటు టిడిపి, వైసిపి నాయకులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొ న్నారు. దంపతులు చలపతిరావు, లలిత కుమారిలను పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలపతిరావు 1989 జూలైలో విడిఒగా బాధ్యతలు చేపట్టి, 2002లో పంచాయతీ కార్యదర్శిగా, 2006లో ఇఒపిఆర్‌డిగా ఉద్యోగోన్నతి పొందారన్నారు. ఎంపిడిఒగా పదోన్నతి లభించినా చిరునవ్వుతో ఆయన దానిని తిరస్కరించి మరొకరికి అవకాశం కల్పించారని అన్నారు.కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు

డాక్టర్ నాగేంద్రప్రసాద్‌కు సన్మానం

నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల లో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ మీసర గండ నాగేంద్ర ప్రసాద్ ఘన సన్మానం అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయలలితకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్, శ్రీదేవి దంపతులను శాలువా, గజమాలలు, జ్ఞాపికలు, పంచరత్న పద్యాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో తెలుగు పండితులు, కవి, గంగనపల్లి వెంకటరమణ, రాష్ట్ర వ్యాయామ విద్య పరిశీలకులు భానుమూర్తిరాజు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యంరాజు, రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు జివి.నారాయణరెడ్డి, నందలూరు, రాజంపేట, పుల్లంపేట, ఒంటిమిట్ట మండలాలకు చెందిన విద్యాశాఖ అధికారులు నాగయ్య, అనంతకృష్ణ, రఘునాథరాజు, చక్రధర రాజు, ప్రభాకర్, ప్రధానోపా ధ్యాయులు రమణయ్య శెట్టి, శివరామ ప్రసాద్, సుచరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోలీసులను ఆశ్రయించిన సిసింద్రీ, శ్రావణి

పోలీసుల రక్షణ కోరిన ప్రేమజంట

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రేమ వివాహం చేసుకున్న ఓ జంట తమకు పెద్దల నుంచి రక్షణ కల్పించాలని బుధవారం తాలూకా పోలీసులను ఆశ్రయించారు. మదనపల్లె పట్టణం, రామారావుకాలనీకి చెందిన సిసింద్రీ(23) కర్ణాటక రాష్ట్రం, బెంగళూరులో ప్రైవేటు ఉద్యోగి. కాగా మండలంలోని బోడిమల్ల దిన్నెకు చెందిన శ్రావణి(22) డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటోంది. గతంలో వీరిద్దరూ డిగ్రీ చదివే సమయంలో ప్రేమించుకున్నారు. అయితే వీరి కులాలు వేరుకావడంతో ఇరువురి తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఇటీవల ఇంట్లో నుంచి వెళిపోయి ప్రేమవివాహం చేసుకున్నారు. అనంతరం పెద్దల నుంచి రక్షణ కోరుతూ పోలీసులను ఆశ్రయించారు.శ్రావణి తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉన్నట్లు పోలీసులకు చెప్పారు. పోలీసులు ఇరువురి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి ప్రేమ జంటకు రక్షణ కల్పిస్తామని తెలిపారు

మంత్రి 'మండిపల్లి' సహకారంతోనే..

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేక చొరవతో మండలం వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రతి గ్రామంలో బోర్లు వేయించి నీటి సమస్యకు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు టిడిపి నాయకులు యనమల మదన్ మోహన్ పేర్కొన్నారు. దాహార్తిని తీర్చాలని నిరసన చేపట్టిన దప్పేపల్లి గ్రామం, కొండవాండ్లపల్లిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎంపిడిఒ విద్యా, ఆర్ డబ్ల్యుఎస్ఎ సురేష్‌కుమార్‌లతో కలిసి టిడిపి మదన్ మోహన్ పర్యటించారు.అక్కడ నెలకొన్న నిటి ఎద్దడి సమస్యను స్థానిక నాయకలు ఉమామహేశ్వరరెడ్డి, రెడ్డయ్య రామంజులతో పరిష్కరించారు.

అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-బి.కొత్తకోట: అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. మృతుడి బంధువులు, పోలీసుల వివరాల మేరకు..పట్టణంలోని రంగసముద్రం రోడ్, పశువుల ఆసుపత్రి నివాసముండే తమ్మిశెట్టి రత్నమయ్య(30)కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవల రత్నమయ్య అప్పులు ఎక్కువగా చేసి అప్పులను తీర్చలేక జీవి తం మీద విరక్తితో మంగళవారం రాత్రి సుమారు 10 గంటలపైన తన ఇంటిలో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి తమ్మిశెట్టి వెంకటరమణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.